# మహబూబ్‌నగర్ జిల్లా రాజపత్రము

**MAHABUBNAGAR DISTRICT GAZETTEE**

# అధికారము క్రింద ప్రచురణ

**PUBLISHED BY AUTHORITY**

## నో టి ఫి కే ష న్ ( ప్రకటన)

### పురపాలక సంఘ కార్యాలయము :: వనపర్తి

నెం. F1/955/2016 వనపర్తి 2016 సం॥ జూన్ నెల 15.. వ తేది

**Ref. Roc.No.F1/955/2016, Dt:15.06.2016 O/o the Wanaparthy Municipality**

1965వ సం॥ము ఆంధ్రప్రదేశ మునిసిపాలిటి సెక్షన్ 263,264,275,278,141,164 మరియు 344ల క్రింద వనపర్తి మునిసిపాలిటి యొక్క ప్రకటన.

1) 1965వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటిల చట్టము 1965వ సంవత్సరపు 6వ నిబంధనల షెడ్యూల్లు 263 సెక్షన్ నిబంధనల క్రింద ఇటు పై చట్టం అని వ్యవహరించబడగలదు.

వనపర్తి మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణం నెం.366, తేది.31.05.2016 ద్వారా తీర్మాణములో క్రింద పట్టికలో సూచించినట్లు మాత్రము ఆయా నిర్ణీత ప్రదేశములలో ఆయా వ్యాపారాలు దిగువ తెల్పిన షరతులు లోబడి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కమీషనర్ నుండి లైసెన్స్ తీసుకొని మరీ నిర్వహించాలని తీర్మాణించబడినది. క్రింది పట్టికలో సూచించిన విధముగా మున్సిపల్ కౌన్సిల్ లైసెన్స్ రుసుము మరియు ప్రజలందరికి తెలియచేయడానికి ఇక్కడ ప్రకటించబడినది.

ఈ నోటిఫికేషన్ ప్రచురణ తేది నుండి (60) రోజులు లోపుగా అమలుకు వస్తుంది. అటువంటి ప్రతి ప్రదేశ ముల యజమానులు లేదా అక్రమణదారులు ఈ నోటిఫికేషన్ ప్రకటించి (30) రోజుల లోపుగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ (కమీషనర్) కు అటువంటి ప్రదేశాలను అటువంటి వ్యాపారములకు ఉపయోగించడము లైసెన్స్ ధరఖాస్తు చేయాలి.

సదరు తీర్మాణము అనుగుణంగా క్రింది పట్టికలో ప్రతి ఐటం ఎదుట వెచ్చించబడిన లైసెన్స్ రుసుము మంజూరు చేయబడి ప్రతి లైసెన్స్‌కు మరియు ఇతర రుసుములు తేది. 1.4.2016 నుండి వసూలు చేయబడగలదు.

2) ఒకవేళ ఒక స్థలాన్ని ఒక ప్రయోజానికి గాక ఇంకా ఎక్కువ ప్రమోజనాలకు ఉపయోగించినట్లు అయితే వ్యక్తి గతముగా ఏ ఒక వ్యాపారానికైనా వసూలు చేసే హెచ్చు రేటు చెల్లించాలి.

3) ఈ ప్రకటన 01.04.2016 నుండి మరియు తరువాత వేరు ప్రకటన చేయు వరకు అమలులో యుండును.

4) పై పేర్కోనబడిన కౌన్సిల్ తీర్మాణము ననుసరించి ఈ క్రింది జాబితాలోని అంశములకు (వ్యాపారములకు) ఎదురుగా చూపబడిన లైసెన్స్‌లు ప్రతి వ్యాపారమునకు వసూలు చేయబడును.

5) ఒకే స్థలమును ఏ వ్యక్తి అయినను ఒకటికి మించి ఎక్కువ వ్యాపారములు చేయుటకు ఉపయోగించిన యెడల అట్టి ప్రతి వ్యాపారమునకు విడివిడిగా లైసెన్స్ తీసుకొన్నచో దేనికి ఎక్కువ ఫీజు అగునో అట్టి ఫీజు చెల్లించిన సరిపోవును. మిషనరి విషయంలో ఇది వర్తించదు. వాటికి వేరు వేరుగా వాటిపై నిర్ణయించబడిన ఫీజు వసూలు చేయబడును.

6) అధికార సంవత్సరము ఏప్రిల్ 1వ తేదిన ప్రారంభమై మార్చి 31వ తేదితో అంతమగును.

7) ప్రతి లైసెన్స్ మున్సిపల్ కమీషనర్ గారిచే కొన్ని ప్రత్యేక కారణముల కొరకు లైసెన్స్ ముందు తేదికి గతించు నని తలంచి నిర్ణయించినప్పుడు ఇట్లు నిర్ణయించినప్పుడు అట్లు నిర్ణయించిన ప్రకారం గతించు కోవాలిసిన యెడల ప్రతి అధికారి సంవత్సరముతో అంతమగును.

8) లైసెన్స్ రెన్యూవల్ నిమిత్తమే ధరఖాస్తులు సంవత్సరాంతమునకు 30 దినములు ముందుగాను మరియు క్రొత్త గా ప్రారంభించిన సంకల్పించిన వ్యాపారములు లైసెన్స్ కొరకు పెట్టుకొనబడు ధరఖాస్తులు సదరు వ్యాపార ములు ప్రారింభించుటకు 30 దినముల ముందుగా దాఖలు చేయవలెను. లైసెన్స్ కొరకై దాఖలు చేయు అర్జి తో వ్యాపారము వారు తలుపు నెంబర్‌తో సహా పూర్తి వ్యాపారము వివరములు తెలియచేయవలయును. లైసెన్స్ ఫీజు చెల్లించి అన్ని వివరములు పూర్తి చేసి దాఖాలు చేసినప్పుడే సరియైన ధరఖాస్తుగా పరిగణించబడును.

9) రెన్యూవల్ లేక క్రొత్తగా వ్యాపారములకు ధరఖాస్తు సంవత్సరాంతమునకు లేక వ్యాపారము ప్రారంభించుటకు ముందు (30) దినములు తక్కువ కాకుండా మున్సిపల్ ఆఫీసులో చేరని యెడల మాములు ఫీజుకు అదనము గా లైసెన్స్ ఫీజులో మున్సిపల్ 25% (నాల్గవ వంతు) చెల్లించవలయును.

10) ఆర్థిక సంవత్సరము ఆఖరు మూడు నెలలతో తెరుచుటకు ఉద్దేశించిన వ్యాపారములకు నిర్ణయించబడిన లైసెన్స్ ఫీజులో 50% (సగము) మాత్రము వసూలు చేయబడును లేక నెలకు వగైరాలకు ఇది వర్తించదు వాటికి పూర్తి ఫీజు చెల్లించవలయును.

11) లైసెన్స్ పొందిన వ్యాపారము ఆపబడినదని గాని జరుగలేదను విషయముపై ఫీజు వాపసు ఇవ్వబడదు.

12) తరగతులు నిర్ణయించు విషయములో కమీషనర్ గారిదే తుది నిర్ణయం.

13) మున్సిపల్ కమీషనర్ గారు ఉత్తర్వు ద్వారా యుక్తమని తోచు నియమ నిబంధనలతో లైసెన్స్ మంజూరు చేయవచ్చును లేక నిరాకరించవచ్చును.

14) ఒక పర్యాయం మంజూరు చేసి లైసెన్స్ బదల్ చేయరాదు. నిర్ణీత రుసుము చెల్లించి క్రొత్తగా లైసెన్స్ పొంద వలెను. ఒక లైసెన్స్‌లో నిర్దేశించిన ప్రదేశము నుండి వ్యాపారము మరియొక ప్రదేశమునకు మార్చుటకు వీలుపడదు. ఆయా వ్యాపారములకు షెడ్యూల్‌లో ఉదహరించిన ప్రకారము రుసుమును చెల్లించి తిరిగి లైసెన్స్ పొందవలెను.

15) లైసెన్స్‌లో ఉదహరించిన షరతు లేక షరతులను లేక బైలాసులను ఉల్లంఘించిన యెడల లైసెన్స్ రద్దు చేయుటకు లైసెన్సింగ్ అధికారికి హక్కు కలిగియుండును.

16) మున్సిపల్ కమీషనర్ గారిచే మంజూరు చేయబడిన లైసెన్స్ ఫ్రేమ్ కట్టించి వ్యాపారము నడుపు ప్రదేశము నందు బహిరంగముగా కనపడునట్లు పెట్టవలయును.

17) ప్రతి లైసెన్స్‌దారుడు పని చేయు వేళలో మున్సిపల్ కమీషనర్ గారు లేక వారి ఆదేశము పొందిన ఏ ఆఫీసర్ అయినా లైసెన్స్ చూపమని అడిగిన వెంటనే చూపవలయును వారికి ఆయా ప్రదేశములు తనిఖీ చేయు అధి కారము కూడా కలదు.

18) లైసెన్స్ ఫీజులు తప్ప ఇతర ఫీజులన్నియు తేది. 01.04.2016 నుండి అమలులోనికి వచ్చును.

Commissioner
Wanaparthy Municipality